PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 168 | 02 శుక్రవారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ...మిగతా 2 లో...

# బాపట్ల జిల్లాలో సీఎం పర్యటన..

### రేపల్లెలో కొత్త పింఛన్లను ప్రారంభించనున్న చంద్రబాబు

- రేపల్లెలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- లబ్ధిదారులతో ముఖాముఖి, బహిరంగ సభలో పాల్గొననున్న సీఎం



రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. బాపట్ల జిల్లా రేపల్లెలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేయనున్నారు. 'పేదల సేవ' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం నేడు బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారు.

**సీఎం పర్యటన పూర్తి షెడ్యూల్ ఇదే..!**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఉదయం 10:45 గంటలకు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, 11:00 గంటలకు రేపల్లె చేరుకుంటారు. ఉదయం 11:25 గంటలకు రేపల్లె పట్టణంలోని 4వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 12:15 గంటలకు ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ...మిగతా 2 లో...

# కరెంట్ బిల్లుతో ట్రాఫిక్ చలాన్ల లింక్ లేదు: సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో కీలక స్పష్టత

- ట్రాఫిక్ చలాన్లను కరెంట్ బిల్లుతో లింక్ చేయాలని ఆదేశించలేదన్న సుప్రీంకోర్టు
- బకాయిల వసూలుకు పలు కఠిన చర్యలు సూచించిన ధర్మాసనం
- చలాన్లు పెండింగ్‌లో ఉంటే వాహనం అమ్మకం, ఆర్‌సీ రెన్యువల్ బంద్
- అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని స్పష్టం చేసిన కోర్టు

ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన ఈ–చలాన్ల బకాయిలను విద్యుత్ బిల్లులతో అనుసంధానం చేయాలనే వార్తలపై సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చింది. విచారణ సంద ర్భంగా ఈ అంశాన్ని కేవలం నోటి మాటగా ప్రస్తావించామే తప్ప, గురువారం వెల్లడిం చిన తుది ఉత్తర్వుల్లో అలాంటి ఆదేశాలేవీ లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, దేశ వ్యాప్తంగా పేరుకుపోయిన చలాన్ల బకాయిల వసూలుకు అత్యంత కఠిన మైన చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.



**అందరికీ తెలియజేయాల్సిన సంతోషకరమైన సమాచారం ఇది:**

# నారా లోకేశ్



### సోషల్ మీడియాలో వైరల్ పోస్టులతో స్పందించిన మంత్రి లోకేశ్

### రంగంలోకి దిగి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన నెల్లూరు కలెక్టర్

కుటుంబానికి ఇల్లు, తండ్రికి వైద్యం, తల్లికి ఉపాధి కల్పిస్తామన్న మంత్రిసోషల్ మీడియా వేదికగా జరిగిన ఓ న్నటి నుంచి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వి "మీ అందరి ప్రార్థనలు ఫలించాయి. బాలుడు రామయ్యను సురక్షితంగా ఇంటికి తీసుకొచ్చాం" అని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా నేతృత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాలుడి ఆచూకీని వేగంగా కనుగొన్నారని ప్రశంసించారు.

# బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

### స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసిన హైకోర్టు



50 శాతం కోటా పరిమితిని దాటవద్దన్న సుప్రీం నిబంధనను గుర్తు చేసిన న్యాయస్థానంబీసీలను టీడీపీ, వైసీపీ మోసం చేస్తున్నాయన్న విజయసాయిబీసీ రిజర్వేషన్ల అంశంపై తెలుగుదేశం, వైసీపీ నాటకాలాడుతున్నాయని, ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్నాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి విమర్శించా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఈ తీర్పుపై విజయసాయి రెడ్డి స్పందిస్తూ... రెండు పార్టీలు ఇదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. "చట్టపరంగా నిలబడవని తెలిసి కూడా రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం, ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా వెనువెంటనే కోర్టుల్లో కేసులు వేయించడం వీరికి పరిపాటిగా మారింది" అని ఆయన ఆరోపించారు. ఈ విధంగా బీసీలను మభ్యపెట్టి, కోర్టు తీర్పులు రాగానే ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి:

### ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి అని ఆరోపణ

### అక్టోబర్ 2 నుంచి ముంబైలో ఆందోళనలకు పిలుపు

### పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్టోబర్ 2 నుంచి తమ పార్టీ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో, వ్యూహాత్మక తప్పులు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ? కావాలంటే తనను ఇప్పుడే అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ విసిరారు.గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను "దేశద్రోహి"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, వారంతా రోడ్లపైకి వస్తే జ్ఞానేశ్ కుమార్ బాస్‌ల రాజీనామాను కూడా ప్రజలు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సవరణ జాబితాను నిలిపివేసి, 2005 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని దీప్కే డిమాండ్ చేశారు.

# సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు: తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్

### 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి

### ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి

### సర్ ప్రక్రియను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారిలో 20 శాతం మంది సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 92 లక్షల మందిలో 65 లక్షల మంది నోటీసులపై స్పందించినట్లు చెప్పారు.నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకు బీఎల్‌ఓలు వెళ్లి సంబంధిత పత్రాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండవల్సిన అవసరం లేదని, ఒక్కరు ఉండి, మిగిలిన అందరి కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుందని అన్నారు. సర్ ప్రక్రియను మరోసారి పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0: అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

### నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం

### పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు

### యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు

### స్కూల్ డ్రాపౌట్ల వారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'



విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్టాత్మక గ్రంథాలయంనెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడూధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# బీసీలకు మరోసారి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు :

### మాజీ మంత్రి బొత్స ఏపీ సీఎం చంద్రబాబు బీసీలకు మరోసారి వెన్నుపోటు పొడిచారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు.



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ( లకు మరోసారి వెన్నుపోటు ) పొడిచారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోఎచేసిన ప్రకటనపై ఆయన స్పందించారు. రిజర్వేషన్లు 50శాతం కంటే మించవద్దని కోర్టు గతంలో స్పష్టంగా తీర్పు ఇచ్చినప్పటికీ బీసీలకు రిజర్వేషన్ల పెంపుదల జీవోను తీసుకొచ్చారని విమర్శించారు.

## '9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు'..

# కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బుధవారం బయలుదేరిన ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో కాక్‌పిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి కో-పైలట్ విమానాన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో విమానం ఒక్కసారిగా భారీగా కిందకు దిగొచ్చింది. దాదాపు 17,000 అడుగుల ఎత్తు ఒక్క నిమిషంలోనే కోల్పోయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వివరాలు వెల్లడించాయి. తీవ్రంగా గాయపడిన స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లగలిగారు. అనంతరం దాడికి పాల్పడిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలో 174 మంది ఉన్నారు.ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా స్మిత్ ధైర్యాన్ని ప్రశంసించారు. ఆయన చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విషాదానికి దారితీసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. స్మిత్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు భారత అధికారులు తెలిపారు.

## దేవుళ్ల మధ్య చిచ్చు: రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి

# తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

# బాపట్ల జిల్లాలో సీఎం పర్యటన..

## రేపల్లెలో కొత్త పింఛన్లను ప్రారంభించనున్న చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాల తర్వాత మధ్యాహ్నం 3:25 గంటలకు రేపల్లె నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. పర్యటన ముగించుకుని సాయంత్రం 5:20 గంటలకు సీఎం తిరిగి ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మొత్తం తగలబడిపోతుందని వ్యాఖ్యానించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల సంఘం అధికారులు బీజేపీతో కుమ్మక్కై పనిచేస్తున్నారని దానం నాగేందర్ ఆరోపించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లోనే సుమారు 20 వేల ఓట్లను ఏకపక్షంగా తొలగించారని పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు వ్యవస్థీకృతంగా 'ఓట్ చోరీ'కి పాల్పడుతున్నారని విమర్శించారు. స్థానికంగా ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.తన నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడే బాధ్యత తనపై ఉందని దానం నాగేందర్ తెలిపారు. తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈసీ స్పందించకపోతే నిరసనలు, ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతమైన నెల రోజుల ప్రస్థానం





## -ప్రతిరోజు 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం

## -హాజరులో 15 శాతం పెరుగుదల

## -334 విద్యాసంస్థలకు నెల రోజులుగా నిరంతర సరఫరా

పజా సీమ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజులకు పైగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 8,000 చదరపు అడుగుల 7,244 మంది విద్యార్థులకు వేడి, రుచికరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందజేస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల్లో ఉన్న 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం 334 విద్యాసంస్థలకు ప్రతిరోజూ అల్పాహారం సరఫరా చేస్తున్నారు.

### నెల రోజులుగా నిరంతరాయ సేవలు

కిచెన్ ప్రారంభమైన నాటి నుంచి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ అల్పాహారాన్ని తయారు చేసి, ప్రత్యేక వాహనాల ద్వారా విద్యాసంస్థలకు సకాలంలో చేరవేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఆహారాన్ని సిద్ధం చేసి, విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయానికి ముందుగానే అందేలా సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తున్నారు.పెద్దఎత్తున అల్పాహారం తయారీ, ప్యాకింగ్, పంపిణీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ కిచెన్ సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారు.

### విద్యార్థుల హాజరులో గణనీయమైన పెరుగుదల

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలు తర్వాత విద్యార్థుల హాజరులో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఉదయాన్నే పోషకాహార అల్పాహారం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవుతుండగా, సగటు హాజరు దాదాపు 15 శాతం మేర పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లో ఉత్సాహం, తరగతుల పట్ల ఆసక్తి, ఏకాగ్రత కూడా పెరిగినట్లు ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు.8 మండలాల్లో 17,244 మంది విద్యార్థులకు



అల్పాహారం
పెద్దపల్లి -4,896,మంథని -1,899,ఓదెల -1,605,శ్రీరాంపూర్ -1,828,
కమాన్‌పూర్ -1,231,ముత్తారం -1,231,రామగిరి- 1,872,
సుల్తానాబాద్ -2,682 మొత్తం 17,244 మంది విద్యార్థులు

### వైవిధ్యమైన పోషకాహార మెనూ

విద్యార్థులకు వారంలో వివిధ రకాల అల్పాహారాన్ని అందిస్తున్నారు.ఒకటవ రోజు ఇడ్లీ -- సాంబార్, రెండవ రోజు పూరీ -- ఆలూ కుర్మా, మూడవరోజు దోశ -- చట్నీ, నాలుగవ రోజు ఉప్మా -- చట్నీ, ఐదవ రోజు మిల్లెట్ ఇడ్లీ -- సాంబార్, ఆరవ రోజు బోండా -- చట్నీ అందిస్తున్నారు.

### విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి తోడ్పాటు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా (ఎఖవీజఖీ) అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, పోషక స్థితి మెరుగుపడటంతో పాటు, పాఠశాలలో చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకుషకాహార అల్పాహారం అందిస్తోంది. 334 విద్యాసంస్థలకు నిరంతరంగా ం, పోషకాహార స్థితి, విద్యా ప్రగతికి మద్దతుగా కొనసాగుతున్న ఈ సేవలు భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో, నాణ్యతతో నిరంతరాయంగా కొనసాగి మరింత మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుకుంటున్నారు.

# ప్రతీక యూపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

"నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు.యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు.1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు... రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

మొదటిపేజీ తరువాయి

స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం.జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది.ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

# కరెంట్ బిల్లుతో ట్రాఫిక్ చలాన్ల లింక్ లేదు: సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో కీలక స్పష్టత

మొదటిపేజీ తరువాయి

జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. ఇకపై చలాన్లు పెండింగ్‌లో ఉంటే వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) రెన్యువల్ లేదా డూప్లికేట్ పత్రాల జారీని నిలిపివేయాలి. వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) ధ్రువీకరణ పత్రాలను కూడా జారీ చేయకూడదు. బకాయిలున్న వాహనాలను పరివహన్ పోర్టల్‌లో బ్లాక్‌లిస్ట్ చేయాలని, దీనివల్ల సదరు వాహనాల విక్రయం లేదా యాజమాన్య బదిలీ సాధ్యం కాదని కోర్టు పేర్కొంది.బకాయిలు చెల్లించని వాహనాలను తనిఖీల్లో గుర్తించి, అవసరమైతే వాటిని సీజ్ చేయాలని కూడా కోర్టు ఆదేశించింది. నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్సులను రెన్యువల్ చేయవద్దని, ఇప్పటికే ఉన్న లైసెన్సులను సస్పెండ్ చేయాలని సూచించింది. కేవలం ఈ-చలాన్లు జారీ చేస్తే సరిపోదని, వాటి ద్వారా విధించిన జరిమానాలను సమర్థంగా వసూలు చేయడంపై దృష్టి సారించాలని ధర్మాసనం అభిప్రాయపడింది.దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సుమారు రూ.49,194.05 కోట్ల విలువైన ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు రూ.26,175.05 కోట్లు మాత్రమే వసూల య్యాయని కోర్టు దృష్టికి వచ్చింది. మోటారు వాహన చట్టం, 1988 నిబంధనల అమలుపై దాదాపు 14 ఏళ్లుగా ఈ కేసు విచారణ జరుగుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 25వ తేదీకి వాయిదా వేసింది.

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?: సీఎం రేవంత్‌కు కేటీఆర్

# సవాల్...!

మొదటిపేజీ తరువాయి

సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు.సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీ ఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తో ందని విమర్శించారు.ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా మని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# దసరా ఉత్సవాలకు గోడ పత్రికను ఆవిష్కరించనున్న వేణుగోపాల్ రెడ్డి!

పుంగనూరు ప్రజా సీమ :

మండల పరిధిలోని చదళ్ళ గ్రామంలో వెలసిన శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దసరా మహోత్సవాల సందర్భంగా పది రోజులపాటు జరిగే విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలను తెలియజేసే గోడ పత్రిక ఆవిష్కరణ శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, ఎన్ వి ఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎన్ వి ఆర్ ట్రస్ట్ సభ్యులు , భక్తులు, గ్రామస్తులు హాజరుకావాలని కోరారు.





# ఉద్యానవన ఉత్పత్తులకు మిట్స్ వర్శిటీ ప్రోత్సాహం

## - జీఐ ట్యాగ్ దరఖాస్తులు దాఖలకు సహకారం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్-ఐపీఎఫ్సీ) ఆధ్వర్యంలో 50 భౌగోళిక సూచి (జీఐ) ట్యాగ్‌ల కోసం అధికారికంగా దరఖాస్తులు సమర్పించబడినట్లు మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో 37 దరఖాస్తులు అనంతపురం,చిత్తూరు,అన్నమయ్య,వైఎస్ ఆర్ కడప,తిరుపతి జిల్లాలకు చెందిన వ్యవసాయ,ఉద్యానవన ఉత్పత్తులకు సంబంధించినవన్నారు.ఈ ఉత్పత్తులలో ముఖ్యంగా మదనపల్లె టమాటా,మదనపల్లె చింతపండు,మదనపల్లె నేరేడు పండు ,అనంతపురం దానిమ్మ,బత్తాయి,తాడిపత్రి జామ,కడప అరటి,బొప్పాయి,ముల్ల వంకాయ,చిత్తూరు సపోటా,చిత్తూరు టోటాపురి,నీలం,బాదామి మామిడి రకాలు,చిత్తూరు పింక్ జామ,కుప్పం ఉలవలు,రాగి తదితర ఉత్పత్తులు ఉన్నాయి.మదనపల్లె కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాయలసీమ హార్టికల్చర్ హబ్ నేపథ్యంలో ఈ జీఐ దరఖాస్తులకు మరింత ప్రాధా న్యత ఏర్పడిందన్నారు. రాయలసీమలో ఉద్యాన ఉత్పత్తుల సాగు,ఉత్పత్తి,ప్రాసెసింగ్,నిల్వ,మార్కెటింగ్, ఎగుమతులకు సమగ్ర మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడమే హార్టికల్చర్ హబ్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ జీఐ దరఖాస్తులు ఆయా ప్రాంతాల ప్రత్యేక ఉత్పత్తుల వైవిధ్యాన్ని,వాటి భౌగోళిక మూలంతో ఏర్పడిన ప్రత్యేక గుర్తింపు, నాణ్యత,ప్రతిష్టను పరిరక్షించేం దుకు చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తా యన్నారు.మిగిలిన దరఖాస్తులు వివిధ కళాకారులు,ఇతర ఉత్పత్తిదారుల సంస్థలకు సంబంధించిన ఉత్పత్తుల కోసం ధాఖలైనట్లు తెలిపారు.జీఐ దరఖాస్తుల ప్రక్రియలో ఎం-టమాటో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్,శ్రీ చౌడేశ్వరి సిల్క్ సారీస్ సొసైటీ,శ్రీ సాయి చింతపండు సొసైటీ,శ్రీ భూదేవి నేరేడు ఫ్రూట్ సొసైటీ,ఏఎఫ్ఎల్ఏబీటీ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్,శ్రీ వాసవి ఫుడ్ ప్రొడక్ట్స్ సొసైటీ,ట్రెడిషనల్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రమోటింగ్ సొసైటీ,శ్రీ రామ హార్టికల్చరల్ ప్రొడక్ట్స్ ప్రమోటింగ్ సొసైటీ,శ్రీ వెంకటేశ్వర ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ తదితర సంస్థలు భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు.ఈ దరఖాస్తు దాఖలు కావడానికి సహకరించిన ప్రొడ్యూసర్ కంపెనీలు,రైతు సంఘాలు,సొసైటీలు మరియు సంబంధిత సంస్థలను,మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మరియు మిట్స్ అడ్వైజర్ (ఆర్ ఠ డి) మరియు మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి ప్రధాన సమన్వయకర్త డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్యల కృషిని ఆయన



అభినందించారు.రైతు కేంద్రిత ఆవిష్కరణలు,సంప్రదాయ వ్యవసాయ జ్ఞాన పరిరక్షణ,ప్రాంతీయ వ్యవసాయ ఉత్పత్తులకు మేధోసంపత్తి హక్కుల ద్వారా చట్టబద్ధమైన గుర్తింపు తీసుకురావడంలో మిట్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.

# గొల్లప్రోలు ప్రజల మనసుల్లో సూర్యారావు చిరస్థానం

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కడారి తమ్మయ్య నాయుడు





గొల్లప్రోలు: (ప్రజా సీమ )

3మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పాము సూర్యారావు చిత్రపటానికి సీనియర్ జనసేన నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. సోమవారం శివైక్యం పొందిన సూర్యారావు స్మారకంగా గురువారం గొల్లప్రోలులో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ.. పాము సూర్యారావు పదవులను ఆశించకుండా ప్రజాసేవే ధ్యేయంగా జీవితాంతం పనిచేశారని అన్నారు. 1952లో వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, సర్పంచ్‌గా సుదీర్ఘకాలం సేవలందించారని తెలిపారు. 1958లో విశాల సహకార పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసి సుమారు రెండు దశాబ్దాల పాటు అధ్యక్షుడిగా, 1964 నుంచి 1988 వరకు 24 ఏళ్లపాటు గ్రామ ప్రెసిడెంట్‌గా పనిచేశారని గుర్తుచేశారు.గొల్లప్రోలు అభివృద్ధిలో సూర్యారావు కీలక పాత్ర పోషించారని తమ్మయ్య నాయుడు తెలిపారు. సురక్షిత మంచినీటి పథకం, నూతన పంచాయతీ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. కరువు సమయంలో దాతల సహకారంతో ఆహారం అందించి ప్రజలను ఆదుకున్నారని పేర్కొన్నారు.1988లో జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై గొల్లప్రోలు బాలికల ఉన్నత పాఠశాలతో పాటు తాటిపర్తి, చేబ్రోలు ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించారని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, డీసీసీ ఉపాధ్యక్షుడిగా, పీసీసీ సభ్యుడిగా కూడా సేవలందించారని పేర్కొన్నారు.ఆలయాల అభివృద్ధికి కూడా సూర్యారావు విశేషంగా కృషి చేశారని తమ్మయ్య నాయుడు అన్నారు. శ్రీరామాలయ అభివృద్ధి కమిటీలో సభ్యుడిగా, అధ్యక్షుడిగా సేవలందించడంతో పాటు పలు ఆలయాల అభివృద్ధికి సహకరించారని తెలిపారు.పాము సూర్యారావు చేసిన ప్రజాసేవ, నిస్వార్థ సేవలు గొల్లప్రోలు ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తమ్మయ్య నాయుడు అన్నారు. అనంతరం సూర్యారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు హర్షణీయం

## - బి.టి.కళాశాలను యూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేయాలి

## - బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ విజ్ఞప్తి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో రూ.లక్ష కోట్ల ఉద్యానవన హబ్ (హార్టికల్చర్ హబ్) శంకుస్థాపనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఇతర మంత్రులకు ఘన స్వాగత పలుకుతున్నామని,అదేవిధంగా మదనపల్లె ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని,బి.టి.కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ మదనపల్లె గడ్డపై రూ.లక్ష కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ప్రతిష్టాత్మక ఉద్యానవన హబ్ (హార్టికల్చర్ హబ్) శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులందరికీ బహుజన యువసేన (బీవైఎస్) తరపున హృదయపూర్వక స్వాగతం,అభినందనలు తెలుపుతున్నామన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లె ప్రాంతంలో ఈ ఉద్యానవన హబ్ ఏర్పాటు కావడం ఇక్కడి రైతులకు,ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మదనపల్లె ప్రజల ఆరోగ్యం మరియు సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం క్రింది ముఖ్యమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని వారు కోరారు.గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమై అర్ధాంతరంగా నిలిచిపోయిన మదనపల్లె ప్రభుత్వ వైద్య కళాశాలను పూర్తి చేయాలని కోరారు.ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ విధానంలో ఈ కళాశాలను పూర్తిచేసి ప్రారంభిస్తామని తెలిపినప్పటికీ,ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని,వెంటనే పనులు చేపట్టి ప్రజలకు వైద్య విద్య మరియు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.?చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బి.టి.కళాశాల (బీటి కాలేజీ) ప్రస్తుతం మూతపడే స్థితికి చేరిందని,ఎన్నికల హామీ మేరకు దీనిని తక్షణమే విశ్వవిద్యాలయంగా (యూనివర్సిటీ)గా ప్రకటించి అభివృద్ధి చేయాలని కోరారు.?ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు,మదనపల్లె ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ రెండు ప్రధాన డిమాండ్లను కూడా ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని పునీత్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన డాక్టర్ నవీన్ కుమార్.. రాజంపేట ఆర్టీసీ బస్సు సమస్యలపై చర్చ..

రాజంపేట నియోజకవర్గ సమస్యలపై మరియు స్థానిక అభివృద్ధి అంశాలపై రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ప్రముఖ వైద్యులు, టీడీపీ నాయకులు డాక్టర్ నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాజంపేట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలపై మంత్రితో చర్చలు జరిపారు. రాజంపేట ఆర్టీసీ డిపో పరిధిలో బస్సు సర్వీసులు చాలా తక్కువగా ఉన్నాయని డాక్టర్ నవీన్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే విద్యార్థులు మరియు ప్రయాణికులు సరైన సమయానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం తక్షణమే మరిన్ని బస్సు సర్వీసులు పెంచాలని కోరగా, మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గత 20 సంవత్సరాలుగా రాజంపేటలో వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూ, తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్న తన కుటుంబ నేపథ్యాన్ని డాక్టర్ నవీన్ కుమార్ మంత్రికి వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో రాజంపేట మున్సిపాలిటీ టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, పార్టీ అధిష్టానం మరియు మంత్రి ఆశీస్సులు అందించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం ద్వారా రాజంపేట పట్టణ, గ్రామీణ ప్రజల ప్రయాణ ఇబ్బందులు త్వరలోనే పరిష్కారమవుతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.



# ప్రజావేదిక సభకు ముస్తాబైన మదనపల్లె

## - టిడిపి,కూటమి శ్రేణులు పెద్దఎత్తున తరలి రావాలి

## - తెలుగుదేశం సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :

ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్,ప్రజావేదిక సభకు అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం ముస్తాబైంది.గురువారం కార్యక్రమ సమన్వయకర్త,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో సభ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి 33వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి కృష్ణ (కమలామద్రి) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లిలో శు క్రవారం ప్రారంభోత్సవానికి సిద్ధమైన హార్టికల్చర్ హబ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికమన్నారు.ఈ బృహత్తర కార్యక్రమానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ మంత్రి నారా లోకేష్,ఇతర మంత్రులు,అతిరథ మహారథులు హాజరవుతున్నారన్నారు.ఈ హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమ ప్రాంత వ్యవసాయానికి ఊతం లభిస్తుందని,ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ధరలు వచ్చి సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు తలారి రాధ,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,ఎం.వేమయ్య,పులి మహాలక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇబ్రహీం!

పుంగనూరు ప్రజాసీమ :

పట్టణంలోని 9వ వార్డ్ నందు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు ఆదేశాల మేరకు గురువారం టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఇబ్రహీం ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాసిర్, యహాసన్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వాల్మీకి చైర్మన్ కి వినతి!

పుంగనూరు ప్రజాసీమ

పట్టణంలోని విశ్రాంత డిఎస్పి, రాష్ట్ర వాల్మీక చైర్మన్ సుకుమార్ బాబును అతని నివాస గృహమునందు గురువారం చౌడేపల్లి మండలం లోని దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి నాయకులు గిత్తిరి రామదాసు, ఆంజనేయలు, పవన్ కళ్యాణ్, కనుమ వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు.



# విద్యార్థి అవ్వ తాతలను సన్మానించిన మండల విద్యాశాఖ అధికారి!

పుంగనూరు ప్రజాసీమ :

మండల పరిధిలోని గూడూరు పల్లి ఉన్నత పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి గౌతమ్ గతంలో 400 మీటర్ల పరుగుపందెం నందు స్టేట్ లెవెల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి, ప్రస్తుతం నేషనల్ లెవెల్ శిక్షణ నిమిత్తం ఏలూరు జిల్లా హీల్ స్కూల్ కి వెళ్లడం జరిగింది. ఆ విద్యార్థి సంరక్షకులు అయినా అవ్వ, తాత లు పాపులమ్మ,నారాయణప్పలను గురువారం శ్యాలవతో సన్మానించారు .ప్రభుత్వం తరపున సమగ్ర శిక్ష ద్వారా 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహక బహుమతిగా 1500 రూపాయలు వితరణ చేశారు. ఈ మొత్తాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి జి నటరాజ రెడ్డి చేతుల మీదుగా వారి సంరక్షకులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ పర్సన్స్ వెంకటరమణ,అరుణ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు!

పుంగనూరు ప్రజాసీమ :

పట్టణంలోని రహమత్ నగర్ సచివాలయం నందు ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ అయేషా నజరీన్ తాజ్ ఆహ్వానం మేరకు అంగన్వాడి ఉత్సవ కార్యక్రమంలో గురువారం ముఖ్య అతిథిగా పుంగనూరు బిజెపి పట్టణ అధ్యక్షులు ఎం జగదీష్ రాజు పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్నటువంటి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలని ,స్వదేశీ వస్తువులు వాడడం వల్ల భారతదేశం అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ 1 రహమత్ నగర్2 ఉబేదుల్లా కాంపౌండ్ కు సంబంధించిన అంగన్వాడి టీచర్ల సేవలను గుర్తించి వారిని సన్మానించి, భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బహుకరించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్, పెద్దమఠం బాబు, చంద్రశేఖర్ రాజు, మల్లిక రాణి గుణసుందరి, రమేష్ ,రామకృష్ణ ,సుబ్రహ్మణ్యం నాన్న బాల లక్ష్మణ కుమార్ ,నాగరాజరాజు నారాయణరాజు, శివ తదితరులు పాల్గొన్నారు



# జగ్గయ్య చెరువు కాలనీలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభం:

# ఘనంగా పందిరి రాట మహోత్సవం

## పిఠాపురం పట్టణంలోని జగ్గయ్య చెరువు కాలనీలో వెలసిన శ్రీ దుర్గమ్మ తల్లి, కొత్త పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం మొండి చెయ్యి

## దరఖాస్తులు స్థానిక ఎన్నికల హడావడి మాత్రమే

## పథకాలు వాసన చూపిస్తున్నారు కాని రుచి చూపించడంలేదు

## ప్రభుత్వంపై ప్రెస్ మీట్లో సిపిఐ,దళిత నాయకులు ధ్వజం

పిఠాపురం: (ప్రజా సీమ )

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న ఒక్కకొత్త పెన్షన్ మంజూచేయలేదని స్థానిక ఎన్నికలు దృష్టిలోపెట్టుకొని పెన్షన్, ఇండ్లస్థలాలు, తల్లికి వందనం లాంటి పథకాలు వాసన చూపిస్తూన్నారు కాని రుచి చూపించకుండా ఊరించడం భావ్యం కాదని,ఇస్తే ఎన్నికల ముందే ఇవ్వాలిలని, లేనిపక్షంలో స్థానిక ఎన్నికలకు ప్రజలుపంజా విసుతారని నేడు 1 వ తేది పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాత పెన్షన్ లే ఇవ్వడంతో స్థానిక తాహశీల్దార్ కార్యాలయం సమీపంలో సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ ప్రెస్ మీట్ ద్వారా మాట్లాడారు. ఎన్నికల్లో షరతలులేని హామీలు ఇచ్చి అమలుచేయడానికి రకరకాల షరతలు పెట్టడం దారుణంమనీ విమర్శించారు. దివ్యాంగుల పెన్షన్ సదరం సర్టిఫికెట్ సులభంగా లభించడంలేదని,వంటరి మహిళకు లీగల్ సర్టిఫికెట్ ముడిపడి ఉండడం తో దరఖాస్తుకు నోచుకోని అమాకులు చాలామంది ఉన్నారని,వృద్దులు అధికారుపెట్టే షరతలకు విసుగు చెందుతున్నారని, ఆవేదన వక్తంచేసారు. ఇలాంటిసమస్యలు ఉన్నా పదిరోజులు దరఖాస్తు గడువులతో బాదితులు దరఖాస్తు చేసుకోలేనిఇబ్బందులు ఉన్నాయన్నారు. ఇదంతా స్థానిక ఎన్నికల ముస్తాబుతప్ప పెన్షన్ ఇచ్చే పద్ధతికాదని, ముఖ్య మంత్రి చంద్రబాబు మోసాలరాజకీయాలు మానలేదని వయసు అనుభవం పెరిగినా రాజకీయంలోమార్పులేదన్నారు. స్థా నిక ఎన్నికల లోపులో హామీలు అమలుచేయకపోతే కూటమి ప్రభుత్వం గద్దెదిగడం కాయమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత నాయకులు రాజాల నాగేశ్వరావు, ఖండవల్లి మారేస్, ఉప్పిటీ ఏసుదాసు,సిపిఐ నాయకులు మోర్త నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారుసత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి.



ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు శాస్త్రోక్తంగా పందిరి రాటను వేశారు.గత సంవత్సరం నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో, ఈ ఏడాది రెండవ సంవత్సరపు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భారీ ఎత్తున, వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త బాలిపల్లి రాంబాబు ఈ సందర్భంగా తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బాలిపల్లి రాంబాబుతో పాటు గాది కోటేశ్వరరావు, సూరంపూడి బాలు, బండి రవి, గౌతు రాజా, వాసంశెట్టి సూరిబాబు, కావాడ పోశయ్య, కర్ణిడి వాసు, అడప దుర్గా, కసిరెడ్డి సాయి, కోలా సాయి, రామారావు, రమేష్, శ్రీను, ఎలుగుబంటి నారాయణరావు తదితర ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలి.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రవి

పిఠాపురం : (ప్రజా సీమ )

న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలని అందుకోసం రక్షణ చట్టం చేసి అమలు చేయాలని పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రవి కోరారు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలని, న్యాయవాదుల పైన పోలీసుల వేధింపులు ఆపాలని, బెజవాడ న్యాయవాదులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని పెద్ద ఎత్తున న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయవాదులపై చట్టాన్ని చేయాల్సిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం దారుణం అన్నారు. సెప్టెంబర్ 29న బెజవాడ భారత్ సెషన్ న్యాయవాదులు శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించేందుకు ర్యాలీగా వెళుతున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఆ సమయంలో మహిళా న్యాయవాదుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. పోలీసులు చట్టనిర్దేశించిన పద్ధతిలో వ్యవహరించకుండా ర్యాలీని అడ్డుకునే పేరుతో దుర్మార్గంగా వ్యవహరించారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ నిరసన తెలియజేసే హక్కును కలిగి ఉన్నారని పోలీసులు గుర్తించాలన్నారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంగు




నూకరాజు ఉపాధ్యక్షులు ఎస్ ఎం అలీ, ఆలిండియా లాయర్స్ యూనియన్ ( ఆ×ాఖ) జిల్లా ఉపాధ్యక్షులు గుది మెళ్ళ శ్రీ భాస్కరాచారులు , న్యాయవాదులు ఎం.రాజా రావు ,సరిదే నాగేశ్వరరావు, రీగన్ రాజు, గౌతు రాజా, కీర్తి హరినాథ్ బాబు, ఎం సత్యవతి, సిహెచ్ చంటిబాబు, దాసరి రమేష్ బాబు, అల్లాడ గీత, పిట్ల రాజేంద్రప్రసాద్, దల్లి శ్రీనివాస్, ఉదయ భాస్కర్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# జయప్రదంగా అంగన్వాడి ఉత్సవం ఉత్సవాలు

పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:

పుల్లంపేట మండలంలోని కేతారాజుపల్లి, దళవాయిపల్లి అంగన్వాడీ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఏ.డబ్లు. ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వివిధ రకాల ఆటలు నిర్వహించి, వారికి బహుమతులు అందజేశారు. చిన్నారుల ఆనందం, ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ ఉత్సవాలకు హాజరైన సి.డి.పి.ఒ. రేణుక మాట్లాడుతూ, అనుబంధ పోషకాహారం గురించి తల్లులందరికీ వివరంగా తెలియజేశారు. ఐ.సి.డి.ఎస్. ద్వారా ఇచ్చే అనుబంధ పౌష్టికాహారం కూడా తప్పనిసరిగా గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు అందరూ తీసుకోవాలని సూచించారు.గర్భవతులకు, బాలింతలకు నెలకు బియ్యం 3 కేజీలు, కందిపప్పు 1 కేజీ, ఆయిల్ 500 గ్రాములు, బాల సంజీవని కిట్లో అటుకులు 1 కేజీ, రాగి పిండి 2 కేజీలు, చిక్కి 250 గ్రాములు, బెల్లం 250 గ్రాములు, ఎండు ఖర్జూరం 250 గ్రాములు, పాలు ఐదు లీటర్లు, కోడిగుడ్లు 25 అందజేస్తామని తెలిపారు. అలాగే టి.హెచ్.ఆర్. పిల్లలకు (ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు) బాలమృతం రెండున్నర కేజీ ప్యాకెట్, కోడిగుడ్లు 25, పాలు రెండున్నర లీటర్లు ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో అందరికీ అందజేస్తామని పేర్కొన్నారు.ఆరోగ్య విషయంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిరోధక



టీకాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. పోషకాహారంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని, తల్లులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని సూచించారు.అనంతరం సి.డి.పి.ఒ. రేణుక అంగన్వాడీ పిల్లలతో కలిసి ఆటలు ఆడి, వారితో సరదాగా సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ జయలక్ష్మమ్మ, అంగన్వాడీ కార్యకర్త సరోజనమ్మ, హెల్పర్ నాగమణి, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వం

## - తెలుగుదేశం యువనేత నాగూర్ వలి హర్షం

## - 14వ వార్డులో అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

మదనపల్లె (ప్రజా సీమ)

: పేదల జీవితాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఇయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) హర్షం వ్యక్తం చేశారు.గురువారం 14వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నాగూర్ వలి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు.ముఖ్యంగా ప్రతినెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తూ





అవ్వతాతలు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,దీర్ఘకాలికవ్యాధి గ్రస్తుల బతుకులకు భరోసా కల్పిస్తున్నారన్నారు.ఏపీని అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపడానికి సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు.అదేవిధంగా నేడు అనగా శుక్రవారం కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో కలిసి మదనపల్లి పట్టణంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువమంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్రమంత్రులు,అతిరథ మహారథులకు ప్రజలు అపూర్వస్వాగతం పలకాలన్నారు.అదేవిధంగా ప్రజావేదిక పేరిట ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీతోపాటు కూటమి పార్టీల శ్రేణులు,ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు గాంధీ జయంతి సందర్భంగా కసాయి దుకాణాలు బంద్

## డ్రై డే పాటించాలని దుకాణదారులకు నోటీసులు అందజేసిన పంచాయతీ కార్యదర్శి: రమేష్

**పుల్లంపేట, ప్రజా సీమ న్యూస్:**

నేడు గాంధీజీ జయంతి సందర్భంగా పుల్లంపేటలో కసాయి (మాంసం) దుకాణాలు మూసివేయాలని పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు దుకాణదారులకు నోటీసులు అందించారు. అక్టోబర్ 2 గాంధీజీ జన్మదిన స్మరించుకుంటూ ఈరోజు నీ డ్రై డేగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజీ చూపిన అహింసా మార్గాన్ని శాంతియుతంగా జీవించాలన్న నినాదంతో, ఆయన జన్మదిన సందర్భంగా ఎక్కడా మాంసం దుకాణాలు తెరవకూడదని సూచించారు. ఎక్కడా జంతు హింస జరగకూడదని, అది సమాజానికి చెడు అని అన్నారు.జంతువులు కూడా మనలో అంతర్భాగమని, జంతు హింస చేయడం నేరమని, కాబట్టి గాంధీజీ జయంతి నాడు ఎటువంటి జీవహింస చేయకూడదని దుకాణదారులకు పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఈ విధానానికి సహకరించాలని కోరారు.





# రైతు బజార్ కాదు.. రైతును దోపిడీ చేసే బజార్

## - కిలో ఉల్లి రూ.35కే అన్ని రైతు బజార్లలో విక్రయించాలి

## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

కూటమి పాలనలో రాష్ట్రంలోని రైతు బజార్లు రైతులు, వినియోగదారులను దోపిడీ చేసే బజార్లుగా మారడం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం ఉదయం వేంపల్లిలో రైతు బజార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి రైతులు, వినియోగదారులు, చిరు వ్యాపారులతో మాట్లాడారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, ఉల్లి తదితర ధరలు పెరిగిపోయాయని తులసి రెడ్డి అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని పేర్కొన్నారు. రైతు బజార్లు రైతులకు మెరుగైన ధర, వినియోగదారులకు తక్కువ ధరకు సరుకులు అందించేలా ఉండాలని, దళారీ వ్యవస్థకు తావు ఉండకూడదన్నారు. అయితే రైతు బజార్‌లో రైతుల నుంచి మూటకు రూ.40, 25 కిలోల టమోటా బాక్సుకు రూ.20 చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. చిరు వ్యాపారుల నుంచి అద్దెలు, ఇతర రుసుముల రూపంలో వసూళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రైతు బజార్ నిర్వహణలో రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలని, రైతు బజార్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి ధరలు పెరిగిన నేపథ్యంలో రైతు బజార్ల ద్వారా కిలో ఉల్లిని రూ.35కే విక్రయించే విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య, బద్రీనాథ్, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
ీ6:04 జూఎ, 1/10/2026ె ం91 91827 13344: జుఅఒ



# కడపలో 3న ఉచిత ఏఐబీఈ లా మోడల్ పరీక్ష

## ఐ ఏ ఎల్ జనరల్ సెక్రటరీ విజయ మారుతి రెడ్డి

**కడప, అక్టోబర్ 1(ప్రజాసీమ):**

అఖిల భారత న్యాయవాదుల పరీక్ష (ఏఐబీఈ)కు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీమతి బసవ రామ తారకం మెమోరియల్ లా కాలేజీ, కడప మరియు మన్సూర్ లా అకాడమీ సహకారంతో అక్టోబర్ 3వ తేదీ శనివారం ఏఐబీఈ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కడప జిల్లా ఐఏఎల్ జనరల్ సెక్రెటరీ జి. విజయ మారుతి రెడ్డి తెలిపారు. కడపలోని శ్రీమతి బసవ రామ తారకం మెమోరియల్ లా కాలేజీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేరు, కళాశాల లేదా ఎన్‌రోల్‌మెంట్ నంబర్, సెల్ నంబర్, ఈ-మెయిల్ వివరాలను వాట్సాప్ ద్వారా 9533735023 లేదా 9849210072 నంబర్లకు పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజయ మారుతి రెడ్డి కోరారు.

# సనాతన ధర్మంలో గురువుల ఆరాధనకు ఎంతో ప్రాధాన్యత ఉంది !

## శ్రీశ్రీశ్రీస్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని కోనేటి వద్ద వెలసిన శ్రీ స్వయం ప్రకాశ రామానంద సరస్వతి మహాస్వామివారి ఆరాధన మహోత్సవాల్లో కర్ణాటక హరిహరపుర శ్రీమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామివారు గురువారం పాల్గొన్నారు . శ్రీ రామానంద స్వామివారి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాన్ని అందించి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా హరిహరపుర పీఠాధిపతి శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామివారు మీడియాతో మాట్లాడుతూ సనాతన ధర్మంలో గురువుల ఆరాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. సుమారు 90 ఏళ్ల క్రితం పరమగురువులు తపస్సు చేసి జీవసమాధి పొందారని తెలిపారు. అప్పటి నుంచి ఈ పుణ్యప్రదేశంలో ఏటా గురువుల ఆరాధన మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు , గురువుల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారు అనుగ్రహించారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు మురళి, రామన్ రావు, రామ్మూర్తి, రాజేష్, మహేష్, పవన్, అశ్వత్తా, తదితరులు పాల్గొన్నారు





# అనంతపల్లి విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీల్లో అవకాశం

## ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 కబడ్డీ, క్రికెట్‌లో ఎంపిక

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

కోడూరు ఎస్వీ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ఈరోజు నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 కబడ్డీ, క్రికెట్ పోటీల్లో అనంతపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కబడ్డీ విభాగంలో ఎస్. దీక్ష, క్రికెట్ విభాగంలో వై. చరణ్ భార్గవ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ ఇద్దరు విద్యార్థులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థుల ఈ సాధనపై స్కూల్ హెచ్‌ఎం పనీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ మయూరి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తామని, రాష్ట్రస్థాయిలోనూ వారు రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# సత్తాచాటిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

## - స్టైపెండ్ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లకు 25 మంది ఎంపిక

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మదనపల్లెకు చెందిన 25 మంది విద్యార్థులు బెంగళూరుకు చెందిన ఎస్ఎస్ఎన్ ఐటీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో స్టైపెండ్ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లకు ఎంపికయ్యారు.ఇంటర్న్‌షిప్ లో విద్యార్థుల ప్రతిభ,పనితీరు ఆధారంగా తదుపరి రూ.2.4 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వార్షిక సీటీసీతో ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉంది.ఎంపికైన విద్యార్థులకు వారి ఆఫర్ లెటర్లలో పేర్కొన్న నిబంధనల ప్రకారం స్టైపెండ్ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు అందించనున్నారు.ఈ సందర్భంగా 25 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి,విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మార్గదర్శకత్వం అందించారు.డాక్టర్ డి.శ్రీనివాసులు రెడ్డి డీన్ ప్లేసెమెంట్స్, డాక్టర్ ఆర్.కిరణ్ కుమార్,ప్లేసెమెంట్ ఆఫీసర్ విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం,శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ ప్రక్రియలో సమన్వయం అందించారు.కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు,ప్రాక్టికల్ అనుభవం మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.25 మంది విద్యార్థులకు స్టైపెండ్ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు లభించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ,ఎంపికైన విద్యార్థులకు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# జగ్గయ్య చెరువు కాలనీలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభం

## ఘనంగా పందిరి రాట మహోత్సవం

**పిఠాపురం: (ప్రజా సీమ )**

పిఠాపురం పట్టణంలోని జగ్గయ్య చెరువు కాలనీలో వెలసిన శ్రీ దుర్గమ్మ తల్లి, సత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు శాస్త్రోక్తంగా పందిరి రాటను వేశారు.గత సంవత్సరం నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో, ఈ ఏడాది రెండవ సంవత్సరపు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భారీ ఎత్తున, వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త బాలిపల్లి రాంబాబు ఈ సందర్భంగా తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బాలిపల్లి రాంబాబుతో పాటు గాది కోటేశ్వరరావు, సూరంపూడి బాలు, బండి రవి, గౌతు రాజా, వాసంశెట్టి సూరిబాబు, కావాడ పోశయ్య, కర్ణుడి వాసు, అడప దుర్గా, కసిరెడ్డి సాయి, కోలా సాయి, రామారావు, రమేష్, శ్రీను, ఎలుగుబంటి నారాయణరావు తదితర ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# స్వాతంత్ర సమరయోధుడు శంకరయ్యను కలిసిన సిపిఐ నాయకులు!

**పుంగనూర ప్రజాసీమ :**

స్వాతంత్ర సమరం లో పాల్గొన్నటువంటి స్వాతంత్ర సమరయోధుడు శంకరయ్యను సిపిఐ నాయకులు గురువారం పెద్దపంజాణి మండలం బనకం దొడ్డి గ్రామంలో అతని నివాస గృహం వద్ద కలవడం జరిగిందని వారు ఒక ప్రకటనలోతెలిపారు.మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మహమ్మద్ జిన్న, లాంటి ప్రముఖులతో కలిసి తిరిగినటువంటి జ్ఞాపకాలను తమతో పంచుకోవడం జరిగిందని వారు తెలిపారు. ( ఆయన వయస్సు 114 సం.) ఆయన 1913 వ సంవత్సరంలో జన్మించారని .ఈరోజు వరకు ఎలాంటి అనారోగ్యము లేకుండా ఆరోగ్యంగా ఉన్నటువంటి శంకరయ్య ని కలవడం చాలా అదృష్టంగా, సంతోషంగా ఉందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటరమణారెడ్డి , రామూర్తి బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు నియోజకవర్గం అధ్యక్షులు అంజప్ప , ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.




# దళవాయిపల్లిలో ముందస్తు గాంధీ జయంతి వేడుకలు

## గాంధీజీ ఆశయాలను ఆచరిద్దాం -- స్వచ్ఛ, శాంతియుత సమాజాన్ని నిర్మిద్దాం

**పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:**

దళవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందస్తు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గాంధీజీ జీవితం, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, సత్యం, అహింస, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గాంధీజీ వేషధారణలో పాల్గొని, ఆయన బోధించిన "సత్యమే జయం -- అహింసే మార్గం" అనే సందేశాన్ని చాటిచెప్పారు.ఈ సందర్భంగా పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం, దేశభక్తి గీతాలు, గాంధీజీ సూక్తుల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ, గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కొత్తపేట పాఠశాలలో ఎస్‌జీఎఫ్ఐ బ్యాడ్మింటన్ పోటీలు

## మండల స్థాయిలో 40 మంది క్రీడాకారుల ప్రతిభ

పుల్లంపేట ప్రజా సీమ న్యూస్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట పాఠశాల ప్రాంగణంలో ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు, సెలక్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలం నుండి సుమారు 40 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల హెచ్‌ఎం అలీఅక్బర్ గారు క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ, వారు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో స్థానం సాధించుకుని పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని, క్రమం తప్పకుండా సాధన చేయాలని ఆయన సూచించారు. విజేతలు వీరేపోటీల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు: బాలికల విభాగం: కొత్తపేట పాఠశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. బాలుర జూనియర్ విభాగం: కొత్తపేట పాఠశాల విద్యార్థులు విజేతలు. బాలుర సీనియర్ విభాగం: టీ.కంపల్లి పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. నిర్వహణలో కీలక పాత్రఈ పోటీలను మండల కోఆర్డినేటర్లు చంద్రకుమార్, సాయిరాం, నాగరాజు, కుళాయిమ్మ తదితరులు సమర్థవం తంగా నిర్వహించారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, పోటీలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, సిబ్బంది, క్రీడాకారులు, తల్లిదండ్రులు



పెద్దస ంఖ్యలో పాల్గొనిక్రీడాకారులను ప్రోత్సహించారు. ఇలాంటిపోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పా టు క్రీడాస్ఫూర్తినిపెంపొందిస్తాయనినిర్వాహకు లుతెలిపారు.

# 41వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు దీ.+ా. విజ్ఞాతం స్కూల్ విద్యార్థులు ఎంపిక

రేణిగుంట (ప్రజా సీమ)

ఈ నెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో జరగనున్న 41వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు రేణిగుంట విమానాశ్రయం ఎదురు గా ఉన్న బి జి ఎస్ విజ్ఞాతం స్కూలు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఎంపికైన విద్యార్థులు వివరాలు: పి.శ్రీ చరిత్రరెడ్డి, కె. కృష్ణ కృతి, సి. హర్షిత, జి. జ్ఞానదా రెడ్డి, పి. శ్రీ హర్షవర్ధన్ రెడ్డి , సి. మోక్షిత్ వర్మ. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను నిర్మలానందనాద మహాస్వామీజీ ఆశీర్వదించారని పాఠశాల డైరెక్టర్ రవిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రవిచంద్ర, ప్రిన్సిపాల్ సరిత అరబి విద్యార్థులను అభినందించి, పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులకు అథ్లెటిక్స్ కోచ్ పి.వి.ఎస్.బి. సత్యనారాయణ శిక్షణ ఇచ్చారని తెలిపారు.



# ఆనంద వృద్ధాశ్రమంలో వేడుకగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

## - చైతన్య సంస్థ 24 ఏళ్ల మానవతా సేవలకు మైలురాయి






మదనపల్లె (ప్రజా సీమ) :

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింపబ డుతున్న ఆనంద వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పీ.ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం,జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు మెడికల్ అండ్ హెల్త్ ప్రివెన్షన్ జిల్లా డైరెక్టర్ అంజాద్ బాషా,ప్రముఖ అడ్వకేట్ డాక్టర్ పట్నూల్ ఫరీదా, షేక్ ఫయాజ్ మేనేజింగ్ డైరెక్టర్,హెల్త్ జోన్స్ రెమెడీస్ (ఫార్మాసెటికల్ కంపెనీ) హైదరాబాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి గారు మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గత 24 సంవత్సరాలుగా సమాజంలో నిరాదరణకు గురైన వృద్ధులు,అనాథలు, ఆశ్రయం లేని వారికి అండగా నిలుస్తోంద న్నారు. ఆనంద వృద్ధాశ్రమం ద్వారా వృద్ధులకు ఆశ్రయం,ఆహారం,వైద్య సేవలు, ప్రేమాభిమానాలు అందిస్తూ కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నామని తెలిపారు. జీవిత చరమాంకంలో ఒంటరితనంతో బాధపడే వృద్ధులకు మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ వారికి గౌరవప్రదమైన జీవనం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వృద్ధులు తమ చట్టబద్ధమైన హక్కుల గురించి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు .కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం,ఆస్తుల విషయంలో మోసాలు,సంరక్షణ లేకపోవడం వంటి సమస్యలు ఎదురైతే చట్టపరంగా న్యాయం పొందే హక్కు ప్రతి వృద్ధుడికి ఉందన్నారు. వృద్ధాప్యాన్ని బలహీనతగా కాకుండా అనుభవాల సంపదగా భావించి ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు మెడికల్ అండ్ హెల్త్ ప్రివెన్షన్ జిల్లా డైరెక్టర్ అంజాద్ బాషా మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, సమయానికి మందులు వాడడం,పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు న్నారు .ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అవసరమైన మందులు,వైద్య సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బెడ్‌షీట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథులైన అంజాద్ బాషా,డాక్టర్ పట్నూల్ ఫరీదాలని సంస్థ తరఫున జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు

# బీసిలపై చంద్రబాబు కపట ప్రేమ

## - మరోసారి బీసీలకు చంద్రబాబు వెన్నుపోటు

## - వైకాపా మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్

వేంపల్లె ప్రజాసీమ:



బీసీలపై ఏపి సిఎం చంద్రబాబు కపట ప్రేమ ప్రదర్శించారని, అందుకు నిదర్శనం స్థానిక సంస్థల్లో బీసిలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ ఏపి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ లను హైకోర్టు కొట్టివేసిందని వైకాపా వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టుకు విరుద్ధంగా డెడికేషన్ పేరుతో టిడిపి కూటమి డ్రామా నడిపిందని మండిపడ్డారు. డెడికేషన్ కమిటీ నివేదిక లేకుండానే జీఓ జారీ చేయడం, చట్టం చేయకుండా జీఓలను తెచ్చారని, హైకోర్టులో రిజర్వేషన్లు కొట్టేస్తారని తెలిసినా బీసి రిజర్వేషన్ల పేరుతో సిఎం చంద్రబాబు పెద్ద డ్రామా ఆడారని ఆరోపించారు. దీంతో మరోసారి బీసిల పట్ల చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్నారు. కేవలం ఓట్ల కోసమే చంద్రబాబు ప్రేమ కురిపించడం తప్ప బీసీలకు చేసిందేమి లేదన్నారు. బీసి లంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అని ప్రకటించిన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. అందుకు తగ్గట్టుగానే బీసిలకు రాజ్యాధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. సిఎం చంద్రబాబు మాత్రం బీసిలపై ఎనలేని ప్రేమ ఉన్నట్లు నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు.

# అకాల వడగండ్ల వానకి అరటి, బొప్పాయి నేలపాలు

## - వందల ఎకరాల్లో పంట నష్టం.. దిక్కుతోచని స్థితిలో రైతులు

## - ప్రభుత్వమే తమకు ఆదుకోవాలని రైతులు వేడుకోలు

వేంపల్లె ప్రజాసీమ:

అకాల వడగండ్ల వానకి అరటి, బొప్పాయి పంటలు నేలకొరిగాయి. వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో బుధవారం సాయంత్రం అకాల వడగండ్ల వర్షానికి అరటి, బొప్పాయి పంటలకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లి, వెలమవారిపల్లి, బక్కనగారిపల్లి, అశోక్ నగర్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన అరటి, బొప్పాయి పంటలకు భారీ నష్టం జరిగింది. రైతులు అండ్లూరు రామాంజనేయ రెడ్డి, చవ్వా రవిశంకర్ రెడ్డి, శనివారపు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పంట సాగు చేస్తే.. తీర చేతికి వచ్చే సమయంలో అకాల వడగండ్ల వానకి తమ పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని.. ప్రభుత్వమే తమకు ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించి సత్వరమే న్యాయం చేయాలని వేడుకున్నారు.





# క్రీడల్లో శ్రీచైతన్య విధ్యార్థుల ప్రతిభ

## - చదువుల్లో, క్రీడల్లో రాణించినప్పుడే భవిష్యత్ కి పునాది

## - కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి వెల్లడించారు. గురువారం ఆ పాఠశాల ఆవరణలో వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థుల పట్ల కరస్పాండెంట్ అభినందించారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటిలకు ఎంపికయ్యారు. ఖోఖో పోటిల్లో బి.శ్రీకాంత్, యు.జగన్, ఎస్.మేఘనాథ్, టి.తరుణ్ సాయి. వాలిబాల్ పోటిల్లో టి.దినేష్, బి.ప్రణీత్, ఏ.పవన్, ఎం.అనిరుధ్, ఏ.సిద్ధార్థ, యు.కార్తీక్. యోగా పోటిల్లో బి.శ్రీకాంత్, చెస్ పోటిల్లో ఓ.గీతాశ్రీ, అభినవ్, టి.తునుశ్రీ లు ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయి పోటిలకు ఎంపికయ్యారు. అలాగే అథ్లెటిక్స్ విభాగంలో పలు పతకాలు కైవసం చేసుకున్నారు. 400 మీటర్ల పరుగుపందెం పోటిల్లో పి.కాశేశ్వర, బి.గౌతమ్ రెడ్డి లు ప్రథమ స్థానంలో నిలిచారు. షాట్పూట్ లో పి.ప్రణీత్ ద్వితీయ స్థానం, బి.మైనావతి తృతీయ స్థానం సాధించారు. 100 మీటర్ల పరుగుపందెం పోటిల్లో బి.మైనావతి ద్వితీయ స్థానం, ఎం.గంగ తులసిధర్ తృతీయ స్థానం సాధించారు. లాంగ్ జంప్ లో పి.కాశేశ్వర తృతీయ స్థానంలో నిలిచారు. 1500 మీటర్ల పరుగుపందెం పోటిల్లో బి.గౌతమ్ రెడ్డి, 100 మీటర్లు సి.నిషిత ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నారు. 200 మీటర్లు సి.నిషిత, డీ.హేమలత తమ ప్రతిభతో విజయాలను సొంతం చేసుకున్నారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, పట్టుదలే ఈ విజయాలకు



నిదర్శనమని కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడల్లో గుర్తింపు సాధించేలా మరింత కృషి చేయాలని, వీటిలో రాణించినప్పుడే భవిష్యత్ కి పునాదిగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయి పోటిల్లో తమ ప్రతిభను చూసి మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే విధ్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేశారు. అంతేకాకుండా వీరికి తర్ఫీదు ఇచ్చిన క్రీడా ఉపాధ్యాయున్ని అభినందించారు.

# జంగాలపల్లి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

## సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు

సిద్ధవటం ప్రజా సీమ

రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో గురువారం జంగాలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు పాల్గొన్నారు. ?లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ నగదును అందజేస్తూ, పేదలు మరియు వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులు వికలాంగులకు గౌరవాన్ని పెంచింది

## రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ హరిప్రసాద్

**సిద్ధవటం ప్రజా సీమ**

రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలోని మాధవరం 1 గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని రాజంపేట పార్లమెంటు కోఆర్డినేటర్ పెగడ హరి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సేవలో- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళల మరియు అనేక రకాల వృత్తి కళాకారులకు వారి జీవనంలో గౌరవాన్ని పెంచిందని తెలియజేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్న ఒకటో తేదీ లేదా అంతకు ముందు రోజు పంపిణీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకుంటున్నదని అన్నారు. ఇదే విధంగా అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చాకచక్యంగా నిర్వహిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేటందుకు కంకణం కట్టుకొని పనిచేస్తున్నదని తెలియజేశారు. ప్రతి పౌరుడు కూటమి ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో అండగా నిలవాలని కోరుకున్నారు. అవ్వ తాతల నిండు ఆశీర్వాదాలు కూటమి ప్రభుత్వ నాయకుల మీద అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాధవరం వన్ గ్రామంలోని టిడిపి నాయకులు, స్వర్ణ గ్రామ సిబ్బంది పాలుపంచుకున్నారు.



# విద్యార్థికి అండగా నిలిచిన చిన్నచౌక్ ఎస్సై హరిప్రసాద్

## గేట్‌లో మంచి ర్యాంకు సాధించిన కృష్ణకుమార్‌కు ఆర్థిక సహాయం

**కడప, అక్టోబర్ 1 (ప్రజాసీమ):**

లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదువుతున్న విద్యార్థి కుప్పు కృష్ణకుమార్‌కు చిన్నచౌక్ ఎస్సై హరిప్రసాద్ అండగా నిలిచారు. కడపకు చెందిన కృష్ణకుమార్ ప్రస్తుతం కె.ఎస్.ఆర్.ఎం. కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. మూడో సంవత్సరం నుంచే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో గేట్ పరీక్షకు సన్నద్ధమై, ఎంతో కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాడు. కృష్ణకుమార్ సాధించిన ప్రతిభను అభినందించిన చిన్నచౌక్ ఎస్సై హరిప్రసాద్, విద్యార్థి చదువుపై ఉన్న ఆసక్తి, లక్ష్యసాధన పట్ల చూపుతున్న పట్టుదలను ప్రశంసించారు. ఒకసారి మంచి ర్యాంకు సాధించినప్పటికీ, తన లక్ష్యాన్ని మరింత ఉన్నతంగా నిర్దేశించుకుని మరోసారి గేట్ పరీక్షకు సిద్ధమవుతూ కష్టపడుతున్నాడని, ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎస్సై పేర్కొన్నారు.అయితే కృష్ణకుమార్ కుటుంబానికి ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందుల కారణంగా అతని చదువుకు కొంత ఇబ్బంది ఏర్పడుతున్న విషయం ఎస్సై హరిప్రసాద్ దృష్టికి వచ్చింది. దీంతో విద్యార్థి ప్రతిభను గుర్తించి అతనికి సహాయం అందించేందుకు ఎస్సై ముందుకు వచ్చారు. అమెరికాలోని యాపిల్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ఆశీష్ కుమార్‌కు కృష్ణకుమార్ పరిస్థితిని వివరించి, విద్యార్థి చదువుకు సహాయం చేయాలని కోరారు. స్పందించిన ఆశీష్ కుమార్ రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతేకాకుండా, కృష్ణకుమార్ తన లక్ష్యాన్ని సాధించే వరకు అవసరమైన సమయంలో తన వంతు సహాయం అందిస్తానని ఆశీష్ కుమార్ భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థి ఉన్నత విద్యకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో అందించిన ఈ సహాయం కృష్ణకుమార్‌కు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

విద్యార్థి పరిస్థితిని తెలుసుకుని ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్న చిన్నచౌక్ ఎస్సై హరిప్రసాద్‌కు కృష్ణకుమార్ కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమెరికాలో ఉద్యోగం చేస్తూ విద్యార్థి భవిష్యత్తుకు అండగా నిలిచిన ఆశీష్ కుమార్‌కు కూడా ధన్యవాదాలు తెలిపారు.ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంతమంది విద్యార్థులు తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని, అలాంటి సమయంలో సమాజంలోని దాతలు, ఉద్యోగులు, అధికారులు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కృష్ణకుమార్ తన పట్టుదలతో చదువులో మరింత రాణించి, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాన్ని సాధించి తన కుటుంబానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.కృష్ణకుమార్ భవిష్యత్తులో నిర్వహించే గేట్ పరీక్షలో కూడా మరింత మంచి ర్యాంకు సాధించి, తన ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకోవాలని చిన్నచౌక్ ఎస్సై హరిప్రసాద్ ఆకాంక్షించారు.



ఫోటో విద్యార్థి కృష్ణకుమార్ ను అభినందిస్తున్న చిన్న చౌక్ ఎస్ఐ హరిప్రసాద్

# ఎమ్మెల్యే పులివర్తి నానిని ఘనంగా సన్మానించిన తులసి రామకృష్ణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు అనగా శుక్రవారం మదనపల్లి పట్టణంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభోత్సవం బ్రహ్మాండంగా నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో గురువారం బుగ్గ కాలువలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపం నందు జరిగిన ప్రజావేదిక సభ సన్నాహక కార్యక్రమానికి ప్రోగ్రాం సమన్వయకర్త,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు.ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఎమ్మెల్యే పులివర్తి నానిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తులసి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుగుదేశం పార్టీలో సమర్థవంతమైన నాయకుడని,ఆయన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కార్యక్రమ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారన్నారు.ఆయన సారథ్యంలో,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశారని,ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి,ఏపీ ముఖ్యమంత్రితోపాటు ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువమంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్ర మంత్రులు అతిరథ మహారథులు హాజరవుతున్నారన్నారు.కావున అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.




# భారతదేశంలో విద్యావ్యాప్తికి అనీబెసెంట్ కృషి చిరస్మరణీయం

## - బి.టి కళాశాల ప్రిన్సిపాల్ గుత్తా హరిబాబు ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారత స్వాతంత్ర్యోద్యమంలో హోం రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధు రాలు,విద్యావేత్త,సామాజిక సంస్కర్త,ఐరిష్ వనిత డాక్టర్ అనీబెసెంట్ జయంతి సందర్భంగా థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరిబాబు ఆధ్వర్యంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది ర్యాలీగా బయలుదేరి బెంగళూరు రోడ్డులోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్‌లో ఉన్న డాక్టర్ అనీబెసెంట్ విగ్రహం వద్దకు చేరుకున్నారు.అక్కడ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కళాశాలలోని బెసెంట్ హాలులో ఉన్న డాక్టర్ అనీబెసెంట్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరిబాబు మాట్లాడుతూ భారతదే శంలో విద్య,మహిళా సాధికారత, సామాజిక సంస్కరణలతోపాటు స్వపరిపాలన కోసం డాక్టర్ అనీ బెసెంట్ చేసిన కృషి చిరస్మరణీయ మని పేర్కొన్నారు.ఆమె ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థులు కూడా హాజరై నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ వారితో మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి హితోధికంగా తమ సహాయ,సహకారాలు అందించాలని కోరారు.పూర్వ విద్యార్థులు కళాశాలకు అవసరమైన మద్దతు ఇవ్వడంలో తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి,అధ్యాపకులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,డాక్టర్ శైలజ సిఎస్,డాక్టర్ డేరంగుల శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డి,టి.బాలాజీ,ఎల్.బి.ప్రదీప్,డాక్టర్ వి.రవీంద్రనాథ్ రెడ్డి,డాక్టర్ జి.గురుప్రసాద్,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ అనీబెసెంట్ సేవలను స్మరించుకున్నారు.



# టక్కోలి గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి

**సిద్ధవటం ప్రజా సీమ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం టక్కోలి గ్రామపంచాయతీలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి పాల్గొని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా సకాలంలో పెన్షన్ అందిస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి నెలా మొదటి రోజునే లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తూ, వారి కుటుంబంలో పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి గారు అండగా నిలుస్తున్నారు అని నాగముని రెడ్డి గారు కొనియాడారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతో కీలకంగా మారిందన్నారు



# యువజనోత్సవాల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ

## - మూడు విభాగాల్లో ప్రథమ బహుమతులు కైవసం

**వేంపల్లె ప్రజాసీమ:**

డిపార్టుమెంట్ ఆఫ్ యూత్, స్టెప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీకీ చెందిన విధ్యార్థులు ప్రతిభ చూపి విజయాన్ని నమోదు చేశారు. యోగి వేమన యూనివర్సిటీలో నిర్వహించిన ఈ యువజనోత్సవాల్లో మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు కైవసం చేసుకున్నారు. వివిధ సాంస్కృతిక విభాగాల్లో తమ కళ, సాహిత్యం ప్రతిభతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగించే ప్రదర్శనలు అందించి, ప్రశంసలు అందుకున్నారు. అలాగే ప్రతిభ చూపిన విధ్యార్థులు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. విధ్యార్థుల పట్ల, ఈ విజయానికి అవసరమైన శిక్షణ అందించిన డిపార్టుమెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ప్రాతినిధ్యం వహించిన ఎన్ఎస్ఎస్ అధికారి డా.కోనప్ప లను డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్, పరిపాలన అధికారి డా.రవికుమార్, అకాడమీక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్ లు అభినందించారు. ఈ విజయం స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.



# జ్యోతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

**సిద్ధవటం ప్రజా సీమ**

రాజంపేట నియోజకవర్గంలో సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో గురువారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వం ఒక్క లక్ష్యం అని మరియు దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రతా పింఛన్లు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ వార్డు సిబ్బంది పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు



# కరెంటు ప్రమాదంలో మరణించిన దామోదర్ రెడ్డి కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆర్థిక చేయూత

**కలకడ ప్రజాసీమ:**



వాయల్పాడు విద్యుత్ శాఖలో లైన్‌మన్ దగ్గర వెల్పర్గా పనిచేసిన దామోదర్ రెడ్డి ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబానికి కలకడ లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. క్లబ్ తరపున దగ్గుబాటి వెంకటేశ్వరరావు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని దామోదర్ రెడ్డి ఇద్దరు పిల్లల భవిష్యత్ అవసరాల కోసం వారి పోస్టాఫీస్ ఖాతాల్లో జమ చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం లో దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఎప్పుడు ముందుంటారని వారి సహాయం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇంటిల్లిపాది అతని సంపాదనతోనే పోషణ కొనసాగించేవారిమని ఇంటి పెద్దదిక్కు మరణించడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మమ్మల్ని గుర్తించి సహాయం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు మరియు దగ్గుభాటి వెంకటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వై.వి. రమణ, లయన్స్ శ్రీనివాసుల రెడ్డి, గంగాధర్, కాంతారావు, హరినాథ్ నాయుడు, రెడ్డి శేఖర్, పునీత్ చౌదరి, రఫీ, భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# సీఎం చంద్రబాబు మదనపల్లె సభను విజయంతం చేయండి

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,బైపాస్ రోడ్డులో నేడు అనగా శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయడం మన అందరి బాధ్యతని,అందరూ నేతలు సంయుక్తంగా కృషిచేసి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఎన్విఆర్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దోమ్మల రమేష్,పరిశీలకులు నెట్టెం వెంకటేష్ తదితరులు ప్రసంగిస్తూ లక్ష కోట్ల రూపాయలతో రాయలసీమ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చి నేడు శంకుస్థాపన చేస్తున్నారని,ఈ సమావేశానికి కేంద్రమంత్రి నిర్మల సీతారామన్,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువనేత విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు,అనంత్ అంబానీలు విచ్చేస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలి (షో ఆప్ శీనా),నాదెండ్ల అరుణ్ తేజ,నవీన్ చౌదరి,మోడెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంఠ,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,పులి మహాలక్ష్మి,తలారి రాధ,చిప్పిలి గురునాథ్ యాదవ్,రఘుపతి నాయుడు,కంచర్ల మల్లికార్జున నాయుడు,రెడ్డి రాయల్,చల్లా చలపతి,జీవి నాయుడు,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మల్లెం ప్రకాష్ నాయుడు,పసుపులేటి శ్రీనివాసులు,కలిశం ప్రకాష్ నాయుడు,ముదిమడుగు రామూర్తి,తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చేయూత

పిఠాపురం : (ప్రజా సీమ )



పిఠాపురం మంగయమ్మరావు పేటలో ఇటీవల అనారోగ్యంతో భర్తను కోల్పోయి, కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కుటుంబానికి లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపదలో అండగా నిలిచారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి కొంతమేర ఆర్థిక, ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ టి.కామేశ్వరరావు తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి మండపేటకు చెందిన యమ్. జ్యోతి మరియు వారి స్నేహితులు సహకరించారు. తమ వంతు సహాయాన్ని అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వారికి లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం ద్వారా వారిలో ధైర్యం, భరోసా కల్పించడమే తమ సేవా సంస్థ లక్ష్యమని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజంలోని దాతలు, సేవాభిమానులు ముందుకు వచ్చి ఇలాంటి కుటుంబాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు."మీ సహాయం ఒక కుటుంబానికి భరోసా...మీ చేయూత ఒక జీవితానికి ఆశ" అనే సందేశంతో ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.

# ప్రజాసేవలో పాము సూర్యారావు చెరగని ముద్ర

కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు -మాదేపల్లి సత్యానందం

పిఠాపురం (ప్రజా సీమ )

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గొల్లప్రోలు అభివృద్ధికి విశేష కృషి చేసిన పాము సూర్యారావు సేవలు చిరస్మరణీయమని కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యనందం అన్నారు. గురువారం గొల్లప్రోలు నగరంలో నిర్వహించిన పాము సూర్యారావు పెద్దకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గొల్లప్రోలు గ్రామ అభివృద్ధికి పాము సూర్యారావు చేసిన కృషిని, ప్రజల పట్ల ఆయన చూపిన అభిమానం, మంచితనాన్ని బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ గొల్లప్రోలు అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి, మాజీ ఎమ్మెల్యే మట్ట ప్రసాద్, కాకినాడ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాశ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ బులిపే జయరాజు, గొల్లప్రోలు యూత్ అధ్యక్షుడు మొగిలి సురేష్, వీరబాబు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాము సూర్యారావు చిత్రపటానికి నివాళులర్పించారు.



# విశ్వం కళాశాలలో వేడుకగా సాగిన గ్రాడ్యుయేషన్ డే

- 301 మంది పీజీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం

- హాజరైన జేఎన్టీయూఏ వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శన రావు

- పాల్గొన్న విశ్వం గ్రూప్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో ప్రథమ అటానమస్ బ్యాచ్ పీజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలో మొత్తం 301 మంది పీజీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.ఇందులో ఎంబీఏ - 194,ఎంసీఏ - 81,ఎం.టెక్ - 26 మంది (ఎంబెడెడ్ సిస్టమ్స్ - 6,సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ - 16,మెషిన్ డిజైనింగ్ - 4) మంది విద్యార్థులు పట్టాలను అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ అనంతపురం వైస్ ఛాన్సలర్ గౌరవనీయులు ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు హాజరై విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది కేవలం సర్టిఫికెట్ల పంపిణీ కాదు.ఇది విద్యార్థి నుండి



ప్రొఫెషనల్ గా,తరగతి గది నుండి పరిశ్రమకు మారే పరివర్తన దినమన్నారు.ఈ రోజు విద్యార్థుల రెండేళ్ల కష్టానికి గుర్తింపు,జూనియర్లకు స్ఫూర్తి, తల్లిదండ్రులకు గర్వకారణమన్నారు.అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ,క్వాంటం టెక్నాలజీల ప్రాముఖ్యతను వివరించారు .ఏఐతో సైబర్ నేరాలు 300 శాతం పెరిగాయని,ఎంసిఎ,ఎం. టెక్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని,రాబోయే 10 ఏళ్లు క్వాంటం యుగమని,భారతదేశ నేషనల్ క్వాంటం మిషన్ లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## అకాడమిక్ టాపర్లకు బంగారు పతకాలు

అకాడమిక్ కాపర్లుగా నిలిచిన విద్యార్థులకు బంగారు పతకాలని అందజేశారు.ఇందులో ఎంబీఏ విభాగం నుండి జి.అఫ్రీన్ (ప్రథమ),టి.మీనా (ద్వితీయ),జి.రెడ్డి హరిత (తృతీయ) ఎంసీఏ విభాగం నుండి షేక్ నసాత్ రుకయా (ప్రథమ),షేక్ సల్మా అంజుమ్ (ద్వితీయ),ఎల్.లతీఫా బాను (తృతీయ) ఎం.టెక్ విభాగం నుండి సీఎస్ఈ నుండి పి.సాయి జాహ్నవి,టి.విష్ణు ప్రియ,ఈసీఈ నుండి జి.గిరీష్మాలకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూఏ ఐసీఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ భానుమూర్తి,విశ్వం గ్రూప్ చైర్మన్ ఎం.ప్రభాకర రెడ్డి,డైరెక్టర్ మిస్ ఎం.నందితా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుబ్బా రెడ్డి,సీఓఈ డాక్టర్ డి.వెంకట శివా రెడ్డి,అన్ని విభాగాల హెచ్ఓడీలు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదవాడి ప్రతి కల నెరవేరాలన్నదే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్ష

పిఠాపురం నియోజకవర్గంలో రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు:

ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)





గొల్లప్రోలు :(ప్రజా సీమ )

పేదవాడి ప్రతి కల నెరవేరాలన్నదే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆకాంక్ష అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో నిర్వహించిన "పేదల సేవలో 2.0" కార్యక్రమానికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాడ గ్రామ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త సేకరణ కోసం రూ.1,50,000 విలువైన డస్ట్‌బిన్లను సాయి ప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో, జ్యోతుల శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.పిఠాపురం నియోజకవర్గంలో దాదాపు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగుల శక్తి, ఆటో డ్రైవర్ల సేవలో వంటి పలు కార్యక్రమాలతో పాటు ప్రజల



సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు., కార్యక్రమాల్లో భాగంగా రూ.9 కోట్లతో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో మోడల్ విలేజ్ డెవలప్‌మెంట్, కుట్టు మిషన్ల పంపిణీ, ఆరోగ్య కార్యక్రమాలు, ప్లేగ్రౌండ్ అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన, పేద కుటుంబాలకు జీవనోపాధి అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు.అభివృద్ధిపై విమర్శలు చేసే ముందువాస్తవాలు తెలుసుకోవాలివైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు సూచించారు.పిఠాపురం నియోజకవర్గంలో రూ.1,500 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించే ముందు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.26 పేజీల నివేదికలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,500 కోట్ల నిధులను విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాడా ఎపిడి సభ్యురాలు వసంత మాధవి, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ కదలి ఈశ్వరి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి, పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, జనసేన పార్టీ నిర్వహణ దళ్ సభ్యులు బుర్ర దివ్యరాజ్, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు రావు అక్షయ్, భవిరిశెట్టి రాంబాబు, పినక వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma